# ప్రభుత్వ సెలవులు

—బి. విద్యాసాగర్

ఒక ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న వుద్యోగికి శలవు గ్రాంటుకావడం ఒక పెద్దసమస్య. క్యాజువల్ లీవ్ గ్రాంటు కావడం కష్టంకాదు కాని, ప్రివిలేజ్ లీవ్ (దీర్ఘకాలం శలవు) మంజూరు కావడం చాలా కష్టం. చాలా ఆలస్యం అవుతుంది. ఒక నెల రోజులు ముందుగా శలవు చీటి యిచ్చి, దగ్గర వుండి కాగితాలు పుటప్ చేయించి, ఆ ఫైలును కనిపెట్టి వుండి, అన్ని దశలలోనూ త్వరగా పని అయ్యేటట్లు చూసుకుంటేకానీ, శలవుమీద వెళ్ళేనాటికి, శలవు గ్రాంటు కాదు. శలవు మంజూరు కాకపోయినా, కొంతమంది, ఆఫీసర్ అనుమతి తీసుకుని, శలవుమీద వెళ్తే, శలవు గ్రాంటు కాలేదు కనుక ఆ నెల జీతం చేతికి రాదు. గ్రాంటు అయినాక యెప్పుడో ఆ నెల జీతం చేతికి వస్తుంది అందాకా యిబ్బంది పడాలి,

మేనక, తనకు మూడు నెలలు శలవు కావాలి అని శలవు చీటి ఆఫీసులో యిచ్చింది ఆమె సచివాలయంలో, ఒక డిపార్టుమెంటులో పని చేస్తోంది. ఆమె పురుడు పోసుకోవడం కోసం శలవు పెట్టింది. ఆమె 10 జనవరి 1968న శలవు చీటి యిచ్చింది మామూలుగా, దానంతట అదే గ్రాంటు అవుతుందనే వుద్దేశంతో ఆమె మొదట్లో పట్టించుకోలేదు ఒక వారంరోజులు అయినాక, ఆ సెక్షనుకు వెళ్ళి కనుక్కుంటే, యింతవరకూ, ఆమె శలవుకు సంబంధించిన కాగితాలు 'పుటప్' చేయలేదని తెలిసింది. మేనక ఖంగారుపడి, ఆ గుమాస్తాతోనూ, సెక్షన్ ఆఫీసర్ తోనూ, తన శలవు త్వరగా గ్రాంటు అయ్యేటట్లు చూడమని మొర పెట్టుకుంది. అయినా, ఆ గుమాస్తా పని తొందరలో ఈ విషయం మరచిపోయి, మరొక మూడు రోజులు గడిచాక మేనక శలవుకు సంబంధించిన ఫైలు పుటప్ చేశాడు. 20 జనవరి 1968న కాగితాలు; శలవు ప్రారంభం అయింది గుమాస్తా అందులో యిలా వ్రాశాడు.

"మిస్ మేనక అనే అప్పర్ డివిజన్ క్లార్కు, 10 ఫిబ్రవరి 1968 నుంచి 10 మే 1968 వరకూ, మూడు నెలల పాటు మెటర్నిటీ శలవు కావాలని కోరుతూ దరఖాస్తు యిచ్చింది ఆమెకు ఈ శలవు గ్రాంటు చేయడం విషయంలో వుత్తర్వులు కోరడమైనది. ఆమెకు యెంత శలవు వుందో నిర్ణయించడానికి ఈ ఫైలు ఫైనాన్సు (సెంట్రల్ అకౌంట్సు సెక్షన్) కు పంపవలసి వుంది. అందుకు అనుమతి కోరడమైనది.

సెక్షన్ ఆఫీసర్ ఈ ఫైలు మర్నాడు చూశాడు కామాలు, ఫుల్‌స్టాపులు పెట్టి వ్యాకరణదోషాలు సరిచేసి, తను వొక వాక్యం కలిపి ఫైలు పంపించాడు పై అధికారులకు. బంట్రోతు మిగతా ఫైల్సుతో పాటు ఈ ఫైలు తీసుకు వెళ్లాడు.

రెండు రోజుల తర్వాత అసిస్టెంట్ సెక్రటరీ ఈ ఫైలు చూసి, అందులో పెద్ద చదవవలసిన విషయం లేదని భావించి శలవు గ్రాంటు చేయడమే కదా అని గుడ్డిగా సంతకం పెట్టాడు. మర్నాడు డిప్యూటీ సెక్రటరీ దగ్గరకు వెళ్లింది. ఆయన శలవుకు సంబంధించిన ఫైలు కదా అని చదవకుండా సంతకం పెట్టాడు. మరొక రెండురోజుల తర్వాత సెక్రటరీ ఈ ఫైలు చూడటం తటస్థించింది ఆయన కాస్త తీరికగా వుండటం వలన ఫైలులో విషయం మేమిటో చదివాడు... ఆశ్చర్యపోయాడు... మిస్ మేనకకు పురుడు పోసుకోవడానికి శలవు, యేమిటి? ఈమెకు వివాహం యెప్పుడు అయింది? వివాహం అయివుంటే ఆమె పేరు గవర్నమెంట్ రికార్డులో యింకా "మిస్" గానే యెందుకు వుంది? ఆమె తెలియచేయలేదా! లేక తెలియచేసినా యింకా మార్పు చేయలేదా! ఈ ప్రశ్నలకు వెంటనే తగిన సమాధానం వ్రాయమని ఫైలు తిప్పి పంపాడు. డిప్యూటీ సెక్రటరీ యిది చదువుకుని, తప్పంతా క్రింది అధికారులదేనని నెపద్దేశంతో, వారిని మందలిస్తూ, నాలుగు వాక్యాలు

[తరువాయి 4వ పుటలో]

## ప్రభుత్వ సెలవులు

[2వ పుట తరువాయి]

వ్రాశాడు. మూడు నెలల తర్వాత ఫైలు తిరుగు ప్రయాణం చేసి గుమాస్తాకు చేరుకుంది. అతను అప్పుడు తన తప్పు గ్రహించాడు. మిస్ మేనక పెళ్ళి కాని మెటర్నిటీ లీవ్ యేమిటి అని, పాత రికార్డ్సు గాలించాడు మేనక తనకు వివాహం అయినట్లు, తన పేరు మిసెస్ మేనకగా మార్చమని దరఖాస్తు యిచ్చి సంవత్సరం పైగా అయినా, యింతవరకు మార్చలేదని గ్రహించాడు వెంటనే, మేనక వివాహం అయి సంవత్సరం పైగా అయిందని, ఆమె పేరు యింకా మార్చనందుకు చింతిస్తున్నామని, నోట్ వ్రాసి పై అధికారులకు పంపాడు. నెమ్మదిగా ప్రయాణం సాగించి వారం రోజుల తర్వాత ఈ ఫైలు సెక్రెటరీకి చేరుకుంది. ఆయన సంతకం అయిన తర్వాత ఫైనాన్సు డిపార్టుమెంట్ కి ఈ ఫైలు పంపడానికి దానికి సంబంధించిన సెక్షన్ కి చేరుకుంది అక్కడ కొంత ఆలస్యం అయినా, ఫైనాన్సు డిపార్టుమెంట్ కి చేరుకుంది.

ఫైనాన్సు డిపార్టుమెంట్ మేనక వివాహం అయినా, ఆమె పేరు మార్పు తెలియచేసే సర్టిఫికేటు అందలేదని ఫైలు తిప్పి పంపారు. ఆ తర్వాత ఒక నెల రోజుల పాటు ఫైలు కదలకుండా ఆగిపోయింది. తర్వాత గుమాస్తా వొకరోజు ఫైలు పై అధికారులకు పంపితే, యింత ఆలస్యం యెందుకు అయిందో, గుమాస్తా సంజాయిషీ యివ్వాలని పై అధికారులు ఫైలు త్రిప్పికొట్టారు. గుమాస్తా తాను పనితొందరలో ఈ ఫైలు చూడలేదని క్షమించమని సంజాయిషీ యిచ్చాడు. అసిస్టెంట్ సెక్రటరీ గుమాస్తా సంజాయిషీ తృప్తికరంగా లేదని, అతనిపై ఎటువంటి చర్య తీసుకోవాలో నిర్ణయించమని పై అధికారులకు నివేదించాడు. ఇక కొన్నాళ్ళు ఆలస్యం అయినాక, మేనక శలవు గ్రాంటు అయింది. అప్పటికే ఆమె పురుడు పోసుకుని తిరిగివచ్చి డ్యూటీలో చేరింది. ★

## ప్రకటన

బందరు డి॥ మునసబు

కోర్టులో

**O. S. No. 58 of 1970**

**Between:**

మచిలీపట్నం మున్సిపాల్టివారు

D. Hr. — వాది

Vs.

షాతిం వున్నీసా వగైరా

— ప్రతివాద్లు

ఈ నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన షాతిం వున్నీసాకు దావా నోటీసులు సర్వ్ నిమిత్తం 21-12-70 కి వాయిదా గనుక ఆక్షేపణలు వున్నవారు సదరు వాయిదా రోజు ఉదయం 10 గంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలకముగా తెలియచేయడమైనది.

పి. ఆదిశేషావతారం

వాది ప్లీడరు

## NOTICE

Summons to defendants

**IN THE COURT OF THE ADDL. CHIEF JUDGE, CITY SMALL CAUSES COURT HYDERABAD**

**S. C. No 938 of 1970**

Between:

M/s. Sri. Venkataramana Cut Piece Centre

... Plaintiffs

And

Basutkar Panduranga Rao & Others

... Defendants.

To

1. Basutkar Panduranga Rao.
2. Basutkar Govinda Rao,
3. Basutkar Laxminarayana,
4. Basutkar Ramachander,
5. Basutkar Ramesh.

All residing at State Bank Road, Mahboobnagar

Where as the Plaintiffs have filed a suit against you for recovery of Rs. 739-50, you are hereby summoned to appear in this Court on 2-1-71 at 11 A. M. to answer the same, failing which the said suit will be determined in your absence.

Dated the 12th day of December, 1970.

P. V. Krishna Murthy,

&

J. Narayana,

Advocates for Plaintiffs.

ముఖచిత్రం:- రాజపూర్ సమర్పించు "మేరానామ్ జోకర్" లో [illegible] పద్మిని.